ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.24.10.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్ జిల్లాలో ఈ తెల్లవారు జామున జరిగిన బస్సు ప్రమాదంలో 20 మందికి పైగా సజీవ దహనమయ్యారు. బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూర్ వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది.

2. వికసిత్ భారత్ స్వప్నాన్ని 2047 నాటికి సాకారం చేసేలా యువత ప్రతిన బూనాలని రోజ్ గార్ మేళా కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

3. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇద్దరు పిల్లల పరిమితిని రద్దు చేయడానికి తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

4. హైదరాబాద్, జనగాం, ఖమ్మం సహా 15 జిల్లాల్లో ఈ రోజు భారీ వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఆయా జిల్లాలకు పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

ప్రమాదం

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా సమీపంలోని చిన్నటేకూరు వద్ద ఈ తెల్లవారుజామున ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సు మంటల్లో చిక్కుకుని 20 మందికి పైగా ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. దాదాపు 40 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుండి బెంగళూరుకు వెళ్తున్న బస్సును ద్విచక్ర వాహనం ఢీకొనడంతో బస్సు మంటల్లో చిక్కుకుందని స్థానికులు తెలిపారు. అత్యవసర తలుపును పగలగొట్టడం ద్వారా దాదాపు డజను మంది ప్రయాణికులు స్వల్ప గాయాలతో తప్పించుకున్నారు. ఈ ప్రమాదం బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో పెట్రోల్ ట్యాంక్ పేలి నిప్పంటుకుందని పోలీసులు తెలిపారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సంఘటన గురించి తెలియగానే ప్రధాన కార్యదర్శి , డీజీపీతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు హెల్ప్ లైన్ నెంబర్లు 9912919545, 9440854433 ఏర్పాటు చేశారు. అలాగే , గద్వాల్ కలెక్టరేట్ లో 9502271122 , 9100901599, 9100901598, గద్వాల్ పోలీస్ ఆఫీసు కంట్రోల్ రూమ్ లో హెల్ప్ లైన్ నెంబర్ 8712661828ను ఏర్పాటు చేశారు. అలాగే , ప్రమాద ఘటన కు సంబంధించి కర్నూలులో కూడా కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నం. 08518-277305 , కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లోని కంట్రోల్ రూమ్ నంబర్ 9121101059 , ఘటనా స్థలం వద్ద కంట్రోల్ రూమ్ నంబర్ 9121101061 కర్నూలు పోలీస్ ఆఫీసు లో ఏర్పాటయిన కంట్రోల్ రూమ్ నంబర్ 9121101075 లో సంప్రదించవచ్చు. ఇంకా , కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో హెల్ప్ డెస్క్ నంబర్ 9494609814 , 9052951010 నంబర్లపైనా బాధిత కుటుంబసభ్యులు సంప్రదించవచ్చు.

ఇక, ఈ ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ , ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే , గాయపడ్డవాళ్లు త్వరగా కోలుకోవాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కర్నూల్ జిల్లా అధికారులతో ప్రమాదంపై మాట్లాడారు.

ఈ ప్రమాదం దురదృష్టకరమని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు , బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు.

**డెస్క్, ఎంఎస్ఎల్,**

కాగా, బస్సులో మొత్తం 43 మంది ప్రయాణికులు ఉండగా వారిలో 23 మంది గాయాలతో తప్పించుకున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కాగా, ఇంత వరకు 11 మృతదేహాలు లభ్యం అయ్యాయని కూడా పేర్కొంది. మిగిలిన వివరాలు ఇంకా స్పష్టం కావలసి ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

**రోజ్ గార్ మేళా- Hyderabad:**

వికసిత భారత స్వప్నాన్ని 2047 నాటికి సాకారం చేసేలా ప్రతినబూనాలని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా 40పైగా కేంద్రాలలో ఏర్పాటు చేసిన 17వ విడత రోజ్ గార్ మేళా లో భాగంగా హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఈ ఉదయం మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ , యువత నేతృత్వంలో దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దటంలో ప్రతి ఒక్కరూ భగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగావకాశాలు వచ్చిన యువత ఈ అవకాశాన్ని , రేపటి దేశ భవిష్యత్ లో వారిని భాగస్వాములను చేసే ప్రక్రియగా చూడాలన్నారు. అత్యధిక యువ జనాభా ఉన్న దేశంగా , యువ మేధస్సుతో ప్రపంచాన్ని శాసించే స్థాయికి దేశం ఎదగాలని మంత్రి అకాంక్షించారు. గత పదేళ్ళుగా కేంద్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు అమలచేసినట్లు చెప్పిన కేంద్రమంత్రి..... భారతదేశం త్వరలో మూడో అతిపెద్ద ఆర్దిక శక్తిగా ఆవిర్భవించనున్నట్లు తెలిపారు.

**బైట్ ... కిషన్ రెడ్డి**

కాగా, ఈ నాటి రోజ్ గార్ మేళాలో హైదరాబాద్ లో 11 విభాగాలకు చెందిన 70 మందిపైగా యువత ఆఫ్ లెటర్లను అందుకున్నారు. ఛీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ వీణా కుమారి , స్థానిక

కార్పొరేటర్ సురేఖ ఓంప్రకాష్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**--- MSL**

**జాబ్ మేళా**

ఇలా ఉండగా , తమకు ఉద్యోగ అవకాశాలు లభించటంపై రోజ్ గార్ మేళా లో ఆఫర్ లెటర్ అందుకున్న పలువురు యువత హర్షం వ్యక్తంచేశారు.

**( Sounbytes- recipients of offer letters)**

**MSL**

**శ్రీధర్ బాబు**

ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న రాష్ట్ర ఐటీ , పరిశ్రమల. శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ ఉదయం 'విక్టోరియా పార్లమెంట్ 'ను సందర్శించారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ 'లీ తార్లామిస్', పార్లమెంటరీ సెక్రటరీ 'షీనా వాట్' ఆయనకు ఘన స్వాగతం పలికారు. శాసనాల తయారీలో పౌరుల భాగస్వామ్యం పెరిగినప్పుడే పారదర్శకత , జవాబుదారీతనం పెరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. 'తెలంగాణ – విక్టోరియా' మధ్య ఇన్‌స్టిట్యూషనల్ కొలాబరేషన్‌ను పెంపొందించేందుకు చొరవ చూపాలని కోరారు. ప్రగతిశీల విధానాలను అనుసరిస్తూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తున్న 'తెలంగాణ' లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని 'లీ తార్లామిస్', 'షీనా వాట్' తెలిపారు. 'తెలంగాణ- విక్టోరియా' మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**పీఎస్**

**గవర్నర్**

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సిద్ధిపేట జిల్లాలోని గౌరారం వద్ద గల కావేరి సీడ్స్ , కావేరి యూనివర్సిటీ, కావేరి రీసర్చ్ సెంటర్ లో పర్యటిస్తున్నారు. జిల్లా కలెక్టర్ హైమావతి , సిద్ధిపేట పోలీస్ కమిషనర్ ఎస్. యం. విజయ్ కుమార్ లు గవర్నర్ కు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

**పీటీసీ సిద్ధిపేట**

**కేబినెట్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇద్దరు పిల్లల పరిమితిని రద్దు చేయడానికి తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గత మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ, 2018 తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 21 (3)ని సవరించడానికి ఆమోదం తెలిపింది, తద్వారా ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. నిన్న సాయంత్రం హైదరాబాద్‌లో జరిగిన మంత్రివర్గ సమావేశం తర్వాత రెవెన్యూ మంత్రి పి. శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ , ఈ సవరణ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకువస్తుందని , దీనిని గవర్నర్ ఆమోదం కోసం పంపుతామని చెప్పారు. వెనుకబడిన తరగతులకి 42 శాతం రిజర్వేషన్లపై వచ్చే నెల 3న జరగనున్న విచారణ సందర్భంగా హైకోర్టు ఆదేశాల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకుంటామని ఆయన అన్నారు.

**ఎస్ఎస్డీ**

**జూబ్లీహిల్స్**

జూబ్లీహిల్‌స్ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో పోటీచేస్తున్న అభ్యర్థులు తమ ప్రచారం ముమ్మరం చేశారు. నామినేషన్ల పరిశీలన పూర్తయిన తర్వాత 81 మంది అభ్యర్థుల నామినేషన్లను రిటర్నింగ్ అధికారి ధ్రువీకరించారు. కాగా , ఈరోజుతో నామినేషన్ల ఉప

సంహరణకు గడువు ముగుస్తుంది. దీంతో , చివరగా ఎంతమంది పోటీలో ఉంటారన్నది ఈ సాయంత్రం ఖరారవుతుంది.

ఈ ఎన్నికలో ప్రధానంగా బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేస్తుండగా.. కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్ బరిలో నిలిచారు. ఇక, బీఆర్ఎస్ పార్టీ నుంచి మాగంటి సునీత పోటీలో ఉన్నారు.

పార్టీల వారీగా అభ్యర్థుల గెలుపు కోసం ఆయా పార్టీల ముఖ్య నాయకులు , కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు , మాజీ మంత్రులు తమ తమ పార్టీల అభ్యర్థుల గెలుపుకోసం ప్రచారం చేస్తున్నారు.

బీజేపీ నుంచి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ కుమార్ తో పాటు.. రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ప్రచార పర్వంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి ప్రచారంలో మాట్లాడుతూ...

**బైట్ - దీపక్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి**

కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ , సీతక్క, వివేక్ వెంకటస్వామి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తదితరులతో పాటు.. పలు కార్పొరేషన్ల చైర్మన్లు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ప్రచారంలో మాట్లాడుతూ...

**బైట్ - నవీన్ యాదవ్, కాంగ్రెస్ అభ్యర్థి**

ఇక, బీఆర్ఎస్ తరపున మాజీ మంత్రులు తారకరామారావు , హరీష్ రావు తదితరులు నిత్యం ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ప్రచారంలో మాట్లాడుతూ...

**బైట్ - మాగంటి సునీత, బీఆర్ఎస్ అభ్యర్థి**

జూబ్లీహిల్స్ శాసన సభ్యుడు మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఈ స్థానంలో ఉప ఎన్నిక అనివార్యమయ్యింది.

డెస్క్

**వాతావరణం**

భద్రాద్రి కొత్తగూడెం , హైదరాబాద్, జనగాం, జోగులాంబ గద్వాల్ , ఖమ్మం, మహబూబ్ నగర్ మేడ్చాల్ మల్కాజ్ గిరి సహా 15 జిల్లాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఆయా జిల్లాలకు పసుపురంగు హెచ్చరిక జారీ చేసింది.

**పీఎస్**

**కొనుగోలు కేంద్రం**

రైతులు పండించిన మొక్కజొన్నలను దళారులకు విక్రయించకుండా.. కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను పొందాలని మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ మురళి నాయక్ సూచించారు. జిల్లా కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ...

**బైట్ : డాక్టర్ మురళి నాయక్.. శాసనసభ్యులు**

**పీటీసీ మహబూబాబాద్**

**జీఎస్టీ**

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో పెంపుడు జంతువులు , మూగజీవాలు పాడిపశువుల యజమానులకు చాలా ప్రయోజనం చేకూరుతుందని , రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన పశువుల మందుల దుకాణం యజమాని పోతుగంటి శ్రీధర్ రెడ్డి చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ....

**బైట్ – శ్రీధర్రెడ్డి**

**పీటీసీ సిరిసల్ల**

**ఇంటర్**

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు వచ్చే ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కానున్నాయి. విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఇంటర్‌బోర్డు ప్రతిపాదిత షెడ్యూల్‌కు ఆమోదం

తెలిపారు. గత విద్యా సంవత్సరం మార్చి 5నుంచి పరీక్షలు మొదలుకాగా ఈసారి 8రోజులు ముందుగా ప్రారంభం కానున్నాయి. పూర్తి షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు త్వరలో ప్రకటించనుంది. తొలి రోజు ఫస్టియర్ , ఆ తర్వాత రోజు సెకండియర్ పరీక్షలు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9లక్షల 50వేల మంది ఇంటర్ మీడియట్ విద్యార్థులు ఉన్నారు.

**డెస్క్**

**పది**

రాష్ట్రంలో పదో తరగతి ఫైనల్ పరీక్ష ఫీజు చెల్లింపు తేదీలను డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రకటించింది. ఆన్లైన్ ద్వారా వచ్చెనెల 14 లోపు ఫీజు చెల్లింపు చేయాలని, విద్యార్థుల డేటాను నవంబర్ 18 లోపు డీఈవోలకు అందించాలని హెడ్ మాస్టర్లకు సూచించింది. 50 రూపాయల ఆలస్య రుసుముతో వచ్చేనెల 29 వరకు, 200 రూపాయల ఆలస్య ఆలస్య రుసుముతో డిసెంబరు 11వ తేదీ వరకు, 500 రూపాయల ఆలస్య రుసుముతో డిసెంబరు 29 వరకు పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించారు.

డెస్క్

**నామినీలు**

బ్యాంకు ఖాతాలకు సంబంధించి ఖాతాదారులు ఇకపై నలుగురు నామినీలను నియమించుకోవచ్చు. దీనికి సంబంధించి బ్యాంకింగ్ చట్టాల సవరణ చట్టం , 2025లో మార్పులు చేశారు. సవరించిన నిబంధనలు నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది.

**డెస్క్**

**వరి ధాన్యం**

వరి ధాన్యం కొనుగోలు పకడ్బందీగా నిర్వహించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులు , కేంద్రాల

నిర్వాహకులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. టోల్ ఫ్రీ నంబరు 9182958858 ను ప్రదర్శించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని వివరించారు.

**పీటీసీ నిర్మల్**

**మద్యం**

రాష్ట్రంలో 2 ,620 మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువు నిన్న ముగిసింది. వీటికోసం మొత్తం 95వేల 436 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి 2వేల 863 కోట్ల రూపాయల ఆదాయం లభించింది. గతంతో పోల్చితే ఇది 218 కోట్ల రూపాయలు అధికం అని అధికారులు చెప్పారు.

**డెస్క్**

పోలియో

ఈరోజును పోలీయో దినోత్సవాన్ని జరుపకుంటున్నారు. పోలియోకు వ్యతిరేకంగా వ్యాక్సిన్ను అభివృద్ధి చేసిన మొదటి బృందానికి నాయకత్వం వహించిన జోనాస్ సాల్క్ పుట్టిన జ్ఞాపకార్థం రోటరీ ఇంటర్నేషనల్ ద్వారా ఈ రోజును ప్రారంభించారు.

**డెస్క్**

**యూఎస్**

ఈరోజజు ఐక్యరాజ్యసమితి దినోత్సవం. ప్రపంచ అభివృద్ధి సమాచార దినోత్సవం ఈ రెండూ అక్టోబర్ 24న జరుపుకుంటారు. ఐక్యరాజ్యసమితి ఆవిర్భావానికి గుర్తుగా ఈ దినోత్సవం జరుపుకుంటే, ప్రపంచ అభివృద్ధి సమాచార దినోత్సవం అభివృద్ధి సమస్యలపై ప్రజల దృష్టిని ఆకర్షించడానికి, అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడానికి జరుపుకుంటారు. 1945 అక్టోబర్ 24న ఐక్యరాజ్యసమితి చార్టర్ అమల్లోకి వచ్చిన రోజును పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు.

**డెస్క్**

**మూసివేత**

శీతాకాలంలో భారీ హిమపాతం కారణంగా కేదార్‌నాథ్ , యమునోత్రి ఆలయాలు నిన్న మూసివేశారు. ఈ రెండు ఆలయాలను భాయి దూజ్ పండుగ రోజున మూసివేశారు , తిరిగి సుమారు ఆరు నెలల తరువాత , ఏప్రిల్-మేలో ఈ ఆలయాలు తెరుచుకుంటాయి. ఈ ఏడాది 18 వేల మందికి పైగా యాత్రికులు ఈ మూసివేత కార్యక్రమానికి హాజరయ్యారని భావిస్తున్నారు. భక్తులు ఆలయాల తలుపులు మూసే ముందు ఉదయం కేదార్‌నాథ్‌లో భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం , కేదార్‌నాథ్, యమునోత్రి ఆలయాల దేవతల విగ్రహాలను పల్లకీలలో శీతాకాల నివాసాలకు తరలించారు.

ఈ సంవత్సరం కేదార్‌నాథ్‌ను 17.39 లక్షల మంది యాత్రికులు సందర్శించారు. ఆలయ మూసివేత కార్యక్రమాన్ని చూడటానికి దాదాపు 18 వేల మంది యాత్రికులు హాజరయ్యారు.

**డెస్క్**